రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 308 బుధవారం 26-11-2025 ఎడిటర్ వేములు అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-



- మూడు విడతల్లో తెలంగాణ పంచాయతీ ఎన్నికలు
- ఫేజ్ 1 : నవంబర్ 27 నుండి నామినేషన్ స్వీకరణ.. డిసెంబర్ 11న పోలింగ్
- గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు
- ఎన్నికల తేదీలు ప్రకటించిన ఎస్ఈసీ

# తెలంగాణలో మోగిన పంచాయితీ ఎన్నికల నగారా..









**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది.. తెలంగాణ పంచాయతీ ఎన్నికల షెడ్యూన్‌ను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఇప్పటికే రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఈసీకి పూర్తి వివరాలు ఇవ్వడంతో.. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 11,14, 17 తేదీల్లో మూడు విడతల్లో ఈ ఎన్నికలు నిర్వహించనుండగా.. ప్రతి ఫేజ్‌కి నడుమ రెండు రోజుల వ్యవధి ఉంటుంది.**

ఈ రోజు నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని ఎన్నికల కమిషనర్ రాణి కుముదుని ప్రకటించారు. మొదటి విడత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 27 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతకు నవంబర్ 30న, మూడో విడతకు డిసెంబర్ 3న నుంచి నామినేషన్లు స్వీకరించారు. పోలింగ్ జరిగిన రోజు మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మొత్తం 3 విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు ఎస్ఈసీ చెప్పారు.

**పంచాయతీ ఎన్నికల తేదీలు ఇవే :**

పంచాయతీ ఎన్నికలను డిసెంబర్ 11, 14, 17వ తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లుగా రాణి కుముదిని వివరించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని రాణి కుముదిని స్పష్టం చేశారు.

**పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల – పోలింగ్ తేదీలు ఇవే**

"సెప్టెంబర్ 29వ తేదీన ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9వ తేదీన షెడ్యూల్‌పై స్టే విధించారు. ఇవాళ రినోటిఫికేషన్‌కు కొత్త షెడ్యూల్‌ను ఇచ్చాం. గ్రామపంచాయితీలు, వార్డు వివరాలు పొలింగ్ స్టేషన్లు, రిజర్వేషన్లు తదితర వివరాలు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు. ఇవాళ్టి నుంచే ఎన్నికల

మిగతా 2లో



## కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే మచ్చ- దీనిని దేశం సహించదు: సుప్రీంకోర్టు

- కస్టడీ మరణాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- వీటిని ఎవరూ సమర్థించలేరని వ్యాఖ్య

పోలీస్ కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే 'మచ్చ' అని, దీనిని దేశం సహించదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసు స్టేషన్లలో సీసీటీవీలు పనిచేయకపోవడాన్ని సుమోటో కేసుగా తీసుకున్న సుప్రీంకోర్టు మంగళవారం దానిపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాజస్థాన్‌లో గడచిన 8 నెలల్లో పోలీసు కస్టడీలో 11 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ద్విసభ్య ధర్మాసనం మంగళవారం ఈ కేసు విచారణ

మిగతా 2లో

## జీహెచ్ఎంసీలో 27 మున్సిపాలిటీలు విలీనం

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం
- సుమారు 4 గంటలకు పైగా కేబినెట్ సమావేశం
- కీలక అంశాలపై చర్చించిన మంత్రివర్గం
- సమావేశం అనంతరం మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రులు





**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.దపెద్ద అంబర్ పేట్, జల్‌పల్లి, తుర్కయంజాల్, శంషాబాద్‌లు, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, దమ్మాయి గూడ, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జీగిర్, మీర్‌పేట్, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్ నగర్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం కాబోతున్నాయి. మరోవైపు మూడో డిస్కం ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కొత్త డిస్కం పరిధిలోకి రానున్నాయి. అదేవిధంగా 3 వేల మెగావాట్ల

మిగతా 2లో



## శతాబ్దాల నాటి గాయాలు ఇవాళ నయం అయ్యాయ్ - అయోధ్యలో ప్రధాని మోదీ

**భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచింద్న మోదీ**

**అయోధ్య :** అయోధ్యలో ఎగురవేసిన ధర్మధ్వజం కేవలం జెండా మాత్రమే కాదని భారతీయ సాంస్కృతిక పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అయోధ్యలో ధ్వజారోహణం అనంతరం జైశ్రీరామ్ నినాదంతో మోదీ ప్రసంగాన్ని ప్రారంభించారు. రామ భక్తుల సంకల్పం సిద్ధించిందని వ్యాఖ్యానించారు. శతాబ్దాల గాయాలు, బాధలు నేడు నయమైనట్లు, 500 ఏళ్ల నాటి తీర్మానం నెరవేరినట్లు తెలిపారు. రామరాజ్య వైభవాన్ని ఈ జెండా ప్రతిబింబిస్తుందని, శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి

మిగతా 2లో

## ఢిల్లీలో వాయు కాలుష్యం.. రంగంలోకి దిగిన ప్రధానమంత్రి కార్యాలయం



2



2

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు.. ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

## రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి పోవాలనుకుంటున్నారు: కేటీఆర్



2లో

- రూ.4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- రేవంత్ రెడ్డి తన మునిమనవలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి వెనుకేసుకోవాలని చూస్తున్నారని విమర్శ
- తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్న కేటీఆర్



2లో

## కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు... తాజాగా 28 మంది సరెండర్

## ఇందిరమ్మ చీరల కార్యక్రమాన్ని నిర్వహించిన డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



**తొలి సమయంకురవి నవంబర్ 25**కురవి మండల కేంద్రంలోని ఓం మినీ ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని అర్హులైన మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని చెప్పారు. ముఖ్యంగా పేద మరియు అట్టడుగు వర్గాల మహిళలకు అందజేస్తున్న ఈ చీరలు రాబోయే పండుగల సందర్భంగా వారి ఆనందాన్ని మరింత పెంచుతాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడి ఇంటికీ చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే గారు అభినందించారు.

## ఇందిరమ్మ చీరల కార్యక్రమాన్ని నిర్వహించిన డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



తొలి సమయంకురవి నవంబర్ 25కురవి మండల కేంద్రంలోని ఓం మినీ ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని అర్హులైన మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని చెప్పారు. ముఖ్యంగా పేద మరియు అట్టడుగు వర్గాల మహిళలకు అందజేస్తున్న ఈ చీరలు రాబోయే పండుగల సందర్భంగా వారి ఆనందాన్ని మరింత పెంచుతాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడి ఇంటికీ చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన వెల్లడించారు.
కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే గారు అభినందించారు.

### పెబ్బేరు శ్రీ సరోజినీ హాస్పిటల్ లో మోకాళ్ళ మార్పిడి





తొలి సమయం పెబ్బేరు నవంబర్ 25 పెబ్బేరు మండలంలోని శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రీమియం ఫస్ట్ గోల్డ్ మోకాలు మార్పిడి ఇంప్లాంట్‌ని ఉపయోగించి టోటల్ మోకాలి మార్పిడి (%ఖ=%) శస్త్రచికిత్సను విజయవంతంగానిర్వహించినందుకు పెబ్బెర్‌లోని శ్రీ సరోజిని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లోని డాక్టర్ ఇ. భరత్ కుమార్ రెడ్డి గారు మరియు మొత్తం సర్జికల్ బృందానికి హృదయపూర్వక అభినందనలు. మీ జట్టుకృషి, అంకితభావం మరియు రోగి సంరక్షణ పట్ల నిబద్ధత నిజంగా ప్రశంసనీయం. ఈ విజయం మీ శస్త్రచికిత్స నైపుణ్యాన్ని మరియు అధునాతన ఆర్థోపెడిక్ సంరక్షణలో ఆసుపత్రి పెరుగుతున్న ప్రమాణాలనుప్రతిబింబిస్తుంది. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో మరియు మీ నైపుణ్యంతో మరిన్ని జీవితాలను మార్చడంలో మీరు మరియు మీ బృందం విజయం సాధించాలనికోరుకుంటున్నాను.

# జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ...





### ప్రత్యేక్షంగా పంపిణీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..

**తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 25:**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ పట్టణంలోని గిరిజన భవన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఎహెచ్ఓ మరియన్న, మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప, కవిత, ట్రేని డిప్యూటీ కలెక్టర్ ఐతు నితీష్ కుమార్, స్థానిక తహసీల్దార్ రాజేశ్వరరావు, రఘుపతి రెడ్డి, స్వయం సహాయక సంఘాలకు మహిళా సభ్యులుతదితరులు పాల్గొన్నారు,అనంతరం వడ్డీ లేని రుణాలు 2 కోట్ల 70 లక్షల 195 రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.

## ఇందిరమ్మ మహిళ చీరలు, వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్...

**తొలి సమయం మహబూబాబాద్, నవంబర్.25**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండల కేంద్రంలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం వడ్డీ లేని రుణాలు 48 కోట్ల 89 లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంపెల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చింతపల్లి మరియు కందికొండ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలు అనుసరించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారి వర్గాలకు సూచించారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే తమ ధాన్యాన్ని విక్రయించి ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, బస్తాలు, గోడౌన్ సౌకర్యాలు లాంటి అంశాలు పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డి.సి.ఓ వెంకటేశ్వర్లు, కురవి,సీరోలు తహసిల్దార్ పున్నం చందర్, విజయ, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,అధికారులు, రైతులు పాల్గొన్నారు.





## మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక కుల రాష్ట్ర నాయకులు

### మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక కుల రాష్ట్ర నాయకులు


### రాష్ట్ర కమిటీని అభినందించిన మంత్రులు

**తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 25:**
ఇటీవల తెలంగాణ రాష్ట్ర పెరిక (పురగిరి క్షత్రియ) కుల రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన యర్రంశెట్టి ముత్తయ్య నాయకత్వంలో మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర రోడ్డు రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. కొత్తగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య వారి రాష్ట్ర కమిటి నాయకులకు మంత్రులు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.

నానాటికి మారుతున్న పరిస్థితుల్లో వివిధ రంగాల్లో పెరిక కులస్థుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా సహాయం అందించాలని, స్థానిక సంస్థల్లో పెరిక కులస్తులకు సముచిత స్థానం కల్పించాలని, ప్రభుత్వ పరంగా ఇచ్చే నామినేటెడ్ పదవుల్లో పెరిక కులస్తులకు అవకాశాలు కల్పించాలని వారు మంత్రులను విజ్ఞప్తి చేశారు. ఉత్పత్తి, శ్రమలో కీలకపాత్ర పోషించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో స్వయం కృషితో రాణిస్తున్న పెరిక కులస్తులు రాజకీయాల్లో కూడా చురుకుగా ఉన్నారని అలాంటి పెరిక కులస్థుల అభివృద్ధికి అన్ని రకాలుగా ప్రభుత్వం తరపునుండి, పార్టీ నుండి సహకారం అందిస్తామని మంత్రులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మీనారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కోట మల్లికార్జున్, ఆక రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకత మల్లికార్జునరావు, ఆర్థిక కార్యదర్శి





బోడకుంటి సుధాకర్, అధికార ప్రతినిధి సాయిని నరేందర్, రాష్ట్ర నాయకులు అంకత ఉమామహేశ్వర్ రావు, బుయ్యాని శివకుమార్, శ్రీధర్ల జగదీశ్వర్, గంప నాగరాజు, యర్రంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు

దిన పత్రిక
తొలి సమయం

బుధవారం 26 నవంబర్ 2025

## ఐకెపి సెంటర్ ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



**తొలి సమయం కురవి నవంబర్ 25:** కురవి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలు అనుసరించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారి వర్గాలకు సూచించారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే తమ ధాన్యాన్ని విక్రయించి ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, బస్తాలు, గోడౌన్ సౌకర్యాలు లాంటి అంశాలు పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు.కేంద్ర ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్మన్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాలు గెలువాలి

## జనగాం డీసీసీ ప్రసిడెంట్ లకావత్ ధనవంతి





తొలి సమయం, మహబూనాబాద్ నవంబర్ 25: టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు ఏం నరేందర్ రెడ్డిని జనగాం డిసిసి ప్రెసిడెంట్ లకావత్ ధన్వంతి, మరియు టీపీసీసీ మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు పార్టీ బలోపేతానికి సూచనలతో పాటు స్థానిక సంస్థలలో అత్యధిక స్థానాలు గెలవాలని అందరిని కలుపుకొని ముందుకు పోవాలని సూచనలు చేసారు

## బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు, దీక్షా దివస్ సన్నాహక సమావేశానికి కొత్తగూడెం బయలుదేరిన ఇల్లందు దిండిగాల రాజేందర్ బి ఆర్ ఎస్ శ్రేణులు.



తొలి సమయం, ఇల్లందునవంబర్,25.దీక్ష దివస్ సన్నాహక సమావేశానికి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపు మేరకు దిండిగాల రాజేందర్ నాయకత్వంలో కొత్తగూడెం బయలుదేరిన ఇల్లందు బి ఆర్ ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జబ్బార్ మాట్లాడుతూ, సన్నాహక సమావేశంతో పాటు ఈ నెల 29 న కేసిఆర్ చావునోట్లో తల పెట్టి సాధించిన తెలంగాణ విజయ గాథను స్మరించుకుంటూ జరుపుకునే పండుగకు ఇల్లందు పట్టణ నాయకులు కార్యకర్తలు కదిలి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిర్ఎస్ నాయకులుటీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బౌసింగ్ నాయక్, నారపాక వసంతరావు , లలిత్ కుమార్ పాసి, దేరంగుల పోశం, రాచపల్లి శీను, కడగంచి వీరస్వామి, సన రాజేష్, చిన్నారి,రవి గౌడ్, సుందరగిరి శీను, పాలడుగు రాజశేఖర్, మునగంటి శివ స్వామి,సునీల్, శ్రీకాంత్, బోడ రామకృష్ణ, పట్టణ మహిళా నాయకురాలు మదార్ బి, మహమ్మద్ నూర్జాన్ ,మహమ్మద్ బీబీ, మూలగుండ్ల ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం మోటార్ కొనిచ్చిన మాజీ సర్పంచ్...



**తొలి సమయం తొర్రూరు నవంబర్ 25**పెద్ద మంగ్యా తండాలోని హాచ్య తండా ప్రజలు గత కొన్ని నెలలుగా తాగునీరు కోసం ఇబ్బందులు పడుతున్నారు వారికి సొంత డబ్బులతో తాగునీటి మోటార్ కొనిచ్చిన మాజీ సర్పంచ్ జాటోతు శారద-రమేష్, తమ త్రాగునీటి ఇబ్బందిని చూసి మోటార్ కొనిచ్చిన మాజీ సర్పంచ్ కి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జాటోతు నెహ్రూ, జాటోతు కేవుల, సంక్రియ, అంబలి, ప్రవీణ్, భద్రూ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలు

# విద్యార్థుల్లో ఆలోచన శక్తిని రేకెత్తిస్తున్నాయి

### జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి సమయం మహబూబాబాద్, నవంబర్.25**విద్యార్థులు పుస్తకాలను చదవడంతోపాటు వాటిలోని అంశాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం ఆదర్శ పాటశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆలోచన శక్తిని రేకెత్తిస్తాయన్నారు. విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్న క్రమంలో బట్టి పద్ధతిని వీడాలని సూచించారు. పుస్తకాలు చదవడం, రాయడం మాత్రమే కాకుండా అందులోని విషయ పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు తర్కికంగా ఆలోచించుటకు కొత్త ఆలోచనలు, పరిష్కారాలు లేదా పద్ధతులను సృష్టించడానికి పెంచుకొనుటకు ఇలాంటి ప్రదర్శనలు దోహద పడతాయని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో స్థానం సంపాదించేలా ప్రయత్నం చేయాలని, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ఎగ్జిబిట్లపై పరిశోధన పద్ధతులను విద్యార్థులను అడిగి వారి యొక్క వివరణను పరిశీలించి అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణమూర్తి ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు ఈ ప్రదర్శన లో 85 ఇన్ స్పైర్, 230 బాల వైజ్ఞానిక పాల్గొన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, వివిధ పాటశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కు సన్మానం.

### వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యం లో.

**తొలి సమయం తొర్రూరు నవంబర్ 25** నూతన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 101 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్గా 2026 సంవత్సరమునకు నూతనంగా ఎన్నికైన గౌరవనీయులు వాసవియన్ మంచాల విజయ్ కుమార్ తొర్రూరుకు విచ్చేసిన సందర్భంగా సి ఎన్ కే ఇన్ఫ్రా డెవలపర్స్ కార్యాలయం లో క్లబ్ అధ్యక్షుడు శ్రీ చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో విజయకుమార్ గారిని శాలువా తో ఘనంగా సత్కరించడం అయినది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు శ్రీ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ , వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ గోపారపు రామ ఉపేందర్ , వాసవి క్లబ్ ఆర్సి బిజ్జాల అనిల్ కుమార్ తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీ చిదిరాల నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు గారు, కోశాధికారి గోపారపు నిరంజన్ వాసవి క్లబ్ బాధ్యులు బిజ్జాల వెంకటరమణ



గారు, బోనగిరి వేణు మాధవ్ గారు, మహంకాళి వెంకటేశ్వర్లు నూతన గవర్నర్ మంచాల విజయ్ కుమార్ గారికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు. క్లబ్ ఉన్నతికి సేవా కార్యక్రమాలకు తాము సహకరిస్తామని గవర్నర్ కు తెలిపారు.

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తరలించడాన్ని అడ్డుకుంటాం

**తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 25:**వెనుకబడిన ప్రాంతమైన గిరిజన జిల్లా మహబూబాబాద్ లో 918 కోట్లతో కేంద్ర ప్రభుత్వం రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేయగా నేటి ప్రజా ప్రతినిధుల అసమర్థత మూలంగా వేరే ప్రాంతానికి తరలిపోవటాన్ని అడ్డుకుంటామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద ఒక ప్రకటనలో తెలిసింది. అత్యధిక మంది గిరిజనులు నివసిస్తున్న మహబూబాబాద్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి నోచుకోక యువతి,యువకులు బ్రతుకు తెరువు కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్న నేటి తరుణంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ద్వారా ఉద్యోగ ఉపాధి కల్పన కలుగుతుందని ఎదురుచూస్తున్న వారి ఆశలపై కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం నీళ్లు చల్లుతుంది. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ రాకపోగా వస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కి అవసరమైన కనీస వసతులు కల్పించలేని అసమర్థ ప్రజా ప్రతినిధులను నిలదీయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ప్రజలకు పిలుపునిస్తోంది. ఎన్నో ఉద్యమాలు పోరాటాల ఫలితంగా ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యక్ష పరోక్ష ఉపాధి కల్పనకు అవకాశం కల్పించే రైల్వే కోచ్ ప్యాక్టరీ తరలింపుకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రకటిస్తున్న%శీ%. ప్రజల ఓట్లతో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్యేలు తరలిపోతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మహబూబాబాద్ లోనే ఏర్పాటు చేసేనట్టుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ చేస్తుంది. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలియజేస్తున్నాం. అభినందనలతో

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం





**తొలి సమయం, కామేపల్లినవంబర్, 25.** కొత్త లింగాల, ముచ్చర్ల గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం. ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే కనకయ్య రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూరైతును రాజు చేయడమే సంకల్పంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, రైతులందరికీ లాభం చేకూర్చే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందనీ, రైతుల అందరికీ అధిక లాభం చూపించి, ప్రైవేటు వ్యక్తులు అమ్మే విత్తనాలని ఎవరూ కొనుగోలు చేయొద్దు, కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోవద్దు. అని అన్నారు.వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కామేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గింజల నర్సిరెడ్డి,కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయలవీరభద్రం,కొండాయిగూడెం,సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావుసింగ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య,రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, స్థానిక తాసిల్దార్,స్థానిక ఎంపీడీవో,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుకు కేంద్రం 'కత్తి' లాంటి నిబంధనలు



పట్ట. హరి ప్రసాద్, కంటెంట్ రైటర్
8790 84 3009

పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) దేశంలో పత్తిని కొనుగోలు చేసే సంస్థ. ఇప్పుడు పత్తి రైతులకు విపత్తు సంస్థగా తయారైంది. మన తెలంగాణలో 43.29 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతోందని దీని దిగుబడి 24.70 లక్షల టన్నుల వరకు ఉండవచ్చని ప్రభుత్వ వర్గాల అంచనాలు. ఏపీలో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేశారు. సుమారు 8 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి పంట విపరీతంగా దెబ్బతింది. ఎకరానికి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతుకు ఇప్పుడు సిసిఐ పెట్టిన రూల్స్ రైతులకు దిక్కుతోచని పరిస్థితిని కల్పిస్తున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తామని చెప్పిన సిసిఐ... ఇప్పుడు 7 క్వింటాళ్ల మాత్రమే మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించడం రైతులకు ఇబ్బంది పెట్టడమే. రూ. 8,110 మద్దతు ధర చెల్లించాలంటే తేమ 12% మించరాదని నిబంధన. వర్షంలో తడిసి, శీతాకాలం, పైగా మంచు ప్రభావం, మొంథా తుఫాన్ వైపరీత్యాల కారణంగా చాలా చోట్ల పత్తి దెబ్బతింది. ఈ సమస్యలతో సతమతమవుతున్న పత్తిరైతుకు సిసిఐ రూల్స్ రంధిపెట్టడమే.

తుఫాన్, భారీ వర్షాల వల్ల రెండు రాష్ట్రాల్లో ఎకరాకు దిగుబడి 5 నుండి 7 క్వింటాళ్లకు మించి రాదని, అందువల్లనే ఎకరాకు 12 నుండి 7 క్వింటాళ్లకు సేకరణ తగ్గించామని సిసిఐ బుజ్జగిస్తోంది. గత ఏడాది దిగుబడిపై 10% పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని ఈ ఏడాది పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్లుగా నిర్ణయించినట్టు కేంద్ర జౌళిశాఖ అధికారులు తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింద్రు. తెలంగాణలో చాలా జిల్లాల్లో పత్తి దిగుబడి ఎకరానికి 11 క్వింటాళ్ల వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్లు అంచనా... పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్లనుంచి 11 క్వింటాళ్ల వరకు పొడిగించాలని కేంద్రానికి తెలంగాణ విజ్ఞప్తి చేస్తోంది.

వాస్తవానికిపత్తి కొనుగోలు కేంద్రాలు కూడా ఆలస్యంగా ఏర్పాటయ్యాయి. సిసిఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకోవాలంటే ముందుగా రైతు సేవా కేంద్రాల్లో పేరు నమోదు చేసుకున్న తరువాత కేంద్రం పెట్టిన 'కిపాస్ కిసాన్ స్లాట్ 'లో 24 గంటల ముందు బుక్ చేసుకోవాలి. ఈ స్లాట్ బుకింగ్ విధానం మారుమూల ప్రాంతాల్లోని దాదాపు 70 శాతం మంది రైతులకు తెలియదు. ఈ బుకింగ్ విధానంలో ఎలాంటి పొరపాట్లు జరిగినా రైతులు ఇబ్బంది పడాల్సిందే. రవాణాకు ఖర్చులు భరించి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాక అనేక నిబంధనలు, ఆంక్షలతో కొనుగోలు చేయకపోయే సరికి బయట ప్రైవేట్ వ్యాపారులకు లేదా దళారులకు క్వింటాల్‌కు రూ. 6400 వంతున అమ్ముకోవలసి వస్తోంది. అంటే క్వింటాలుకు కనీసం దక్కాల్సిన రూ. 8000 కు కేవలం రూ. 6000 మాత్రమే దక్కుతుందంటే ఆ రైతు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేం. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో జిన్నింగ్ మిల్స్ మూతపడడంతో పత్తి కొనుగోళ్లు అసలు జరగడం లేదు. ఎల్1, ఎల్2 అంటూ కేటగిరిలవారీగా జిన్నింగ్ మిల్లులను విభజించడమే జిన్నింగ్ మిల్స్ మూతపడడానికి దారితీసింది.

అమెరికాతో వాణిజ్య చర్చలు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ పంటలపై ప్రభావం చూపిస్తున్నట్లు వాణిజ్యరంగాల నిపుణుల మాట. అమెరికా పత్తి దిగుమతులపై 11% సుంకాన్ని భారత ప్రభుత్వం అకస్మాత్తుగా ఎత్తివేసింది. ఆ ఎత్తివేత మొదట గత ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు మాత్రమే జరగ్గా, మళ్లీ ఇప్పుడు డిసెంబర్ వరకు పొడిగించారు. ఈ కారణంగానే గతంలో ఎలాంటి నిబంధనలు లేకుండా, అడ్డంకులు లేకుండా పత్తిని కొనుగోలు చేసే %ఎఎఐ% ఇప్పుడు 7 క్వింటాళ్లు మాత్రమే కొంటానని చెబోతోంది. భారత్ వ్యవసాయ ఆధారిత దేశం. ఆర్థిక రంగంలో వ్యవసాయ రంగం 15 శాతం వాటాను కలిగి ఉంది. దేశం లోని శ్రామిక శక్తిలో దాదాపు 45.5 శాతం మంది వ్యవసాయంతో ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. రైతు వ్యతిరేక చట్టాలు, అధిక రుణ భారాలు, ప్రభుత్వ విధానాలు సరిగ్గా లేకపోవడం, సబ్సిడీల్లో అవినీతి, పంట వైఫల్యం, ఆర్థిక సమస్యలు.... ఇవన్నీ రైతు కుటుంబాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. దీంతో రైతుల ఆత్మహత్యలకు కారణంగా అధ్యయనాలు వెల్లడి.

వ్యవసాయానికి సంబంధించి రైతులు, రైతు కూలీలు, కార్మికులు కలిపి మొత్తం 11,290 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. దేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితుల్లో ఈ సంఖ్య 6.6 శాతంగా ఉన్నట్టు తేలింది. ఇంకా పెరిగే అవకాశం కనిపిస్తోంది. పత్తి రైతుల విషయంలో కేంద్రం ఈ సంక్షోభంపై చర్యలు తీసుకోకుంటే కాస్త ఊరట లభించే అవకాశం ఉంది.

## మంత్రి తుమ్మల రైతు నేస్తం విడియో కాన్ఫిరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య .

## రేపల్లె వాడ మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ



**తొలి సమయం, ఇల్లందునవంబర్, 25.** ఇల్లందు మండలం రేపల్లెవాడ రైతు వేదిక నందు జరిగిన కార్యక్రమంలో, ఎమ్మెల్యే ఖోరం కనకయ్య చే ప్రభుత్వం సబ్సిడితో అందిచే నూతన అధిక దిగుబడి వరి వంగడాల పంపిణి ప్రారంభం. విడియో కాన్ఫిరెన్స్ ద్వారా రైతుల వద్ద నుండి మంత్రి గారు సలహాలు,సూచనలు స్వీకరణ. అధిక దిగుబడి కోసం అంతర పంటలపై ధృష్టి సారించాలని రైతులకు మంత్రి గారు సూచన. ముసాయిదా విత్తనాల సిడ్స్ 2025,ముసాయిదా సీడ్స్ 1966 చట్టాల గురించి అధికారలు రైతులకు అవగాహన జరిపారు. కేంద్ర ముసాయిదా చట్టంలో రైతులకు ఉపయోగ పడేవి,రాష్ట ప్రభుత్వంకు ఉండే హక్కులపై రైతులనుండిసలహాలు స్వీకరించారు ,వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్,ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,కామేపల్లి సొసైటి చైర్మెన్ పుచ్చకాయల వీరభద్రం, డి .ఎ. ఓ. వి బాబురావు, ఎం. ఎ. వో సతీష్,టెక్నికల్ ఏ.వో రామక్రిష్ణ, బి. టి.ఎం. రేవతి, ఎ .ఇ. వో. సందీప్,నాయకులు కాకటి భార్గవ్,పూనెం సురేందర్,పత్తే మహ్మద్,తాటి భిక్షం,మాజీ సర్పంచులు కల్తీ పద్మ,పాయం స్వాతి,టౌన్ మహిళ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప,ప్రసన్న కుమార్ యాదవ్ ,స్థానిక రైతులు తదితరులు పాల్గోన్నారు.

## రామాలయంలో దేవత మూర్తుల విగ్రహాల ఆవిష్కరణ

### మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం






**తొలి సమయం, ఇల్లందునవంబర్, 25.** ఇల్లందు పట్టణం లోని ఎనిమిదో వార్డు నందుగల శ్రీ సీతారామ ఆలయంలో సీతారామ, లక్ష్మణ, హనుమాన్ విగ్రహాల ప్రతిష్టాపన, గణపతి, దుర్గ మాత, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నందీశ్వర స్వామి విగ్రహాలను వేద పండితుల సమక్షంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమా వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మీ, డిఎస్పి చంద్రబాను దంపతులు, మడతరమ వెంకట్ గౌడ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన%శీ% లో ఇల్లందు మండలం, పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏక్తా హౌస్ టీం సభ్యులు మామిడి శివ, కోటగిరి రాజు, మెరుగు భరత్, కంది సదానందం, మునాఫ్, రేఖ రవిశంకర్, స్వామి నాయక్, విక్కీగోపి తదితరులు పాల్గొన్నారు



# డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యాలలో అత్యంత ప్రమాదకరమైనది ఏది..? మూడు వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు

వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా..

వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల రోగులు పెద్ద సంఖ్యలో కనిపిస్తారు. ఇటీవలి నివేదిక ప్రకారం.. జూలై మొదటి 10 రోజులలో ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో డెంగ్యూ రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. డెంగ్యూ-మలేరియా లేదా చికున్‌గున్యా చాలా ప్రమాదకరమైనవి. అలాగే ప్రతి సంవత్సరం వాటి కారణంగా చాలా మంది మరణిస్తున్నారు. అందుకే వాటిని నివారించడంపై దృష్టి పెట్టాలి. ఈ మూడు వ్యాధులను అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే వాటిని సమర్థవంతంగా నివారించవచ్చు. ఈ మూడింటికి తేడా ఏమిటో తెలుసుకుందాం..

డెంగ్యూ: డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్. ఈ వైరస్ సోకిన దోమలు పగటిపూట ఎక్కువగా కుడతాయి. అందుకే ఫుల్ స్లీవ్ దుస్తులు ధరించాలని ప్రజలకు సూచిస్తున్నారు వైద్యులు. సాధారణ జ్వరం నుంచి అధికంగా వచ్చే అవకాశాలు. ఫ్లూ వంటి లక్షణాలతో పాటు కొన్ని సందర్భాలలో రక్తస్రావం, రక్తపోటు లెవల్స్ పడిపోవడం, మరణం కూడా సంభవించవచ్చు. డెంగ్యూ జ్వరం కారణంగా రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా తగ్గుతాయి. అతి పెద్ద విషయం ఏమిటంటే, వ్యాధి సోకిన వ్యక్తిని సంప్రదించడం వల్ల డెంగ్యూ జ్వరం రాదు. దీన్ని నివారించడానికి, దోమలను నివారించాలి. మలేరియా: డెంగ్యూ లాంటి మలేరియా కూడా ప్రమాదకరం. ఈ వ్యాధి పరాన్నజీవి వల్ల వస్తుంది. పరాన్నజీవి సోకిన దోమలు కుట్టడం వల్ల మలేరియా సోకుతుంది. మలేరియాలో, అధిక జ్వరం మరియు వణుకు ఇవ్వడం ద్వారా చలిగా అనిపిస్తుంది. మలేరియా కూడా తీవ్రంగా ఉంటుంది. దీని కారణంగా, ఊపిరితిత్తులలో ద్రవం పేరుకుపోతుంది, దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కొన్నిసార్లు మలేరియా కిడ్నీ-కాలేయం కూడా దెబ్బతింటుంది. అయితే, ఈ వ్యాధిని మందులతో నయం చేయవచ్చు.

**ఇవి కూడా చదవండి**

కారంతో కూడిన ఆహారం తిన్న తర్వాత కడుపు మంటగా ఉందా..? ఇలా చేయండి!

ఆ వయస్సు వారిని వేధిస్తున్న రుతుక్రమ సమస్య.. ఆయుర్వేద చిట్కాలతో దూరం కావాల్సిందే..!

ఈ నాలుగు డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి..? ఇవి రోజువారీ ఆహారంలో చేర్చుకోండి

చికున్‌గున్యా: చికున్‌గున్యా కూడా దోమల వల్ల వచ్చే వ్యాధి. ఇది చికున్‌గున్యా వైరస్ ద్వారా వ్యాపిస్తుంది. దీని మొదటి లక్షణాలు జ్వరం, చర్మంపై దద్దుర్లు. జ్వరం అకస్మాత్తుగా వస్తుంది. చాలా వేగంగా ఉంటుంది. దీంతో పాటు కీళ్ల నొప్పులు, తలనొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు కూడా రావచ్చు. చికున్‌గున్యాకు నిర్దిష్ట యాంటీవైరల్ ఔషధం లేదు. దోమల వల్ల వచ్చే ఇతర వ్యాధుల మాదిరిగానే దీనిని చికిత్స చేస్తారు. చికున్‌గున్యా బారిన పడిన రోగులు పుష్కలంగా నీరు, ద్రవాన్ని తాగడం మంచిది. దోమల వల్ల వచ్చే వ్యాధులను నివారించే మార్గాలుఫుల్ స్లీవ్ దుస్తులు ధరించండి. రాత్రి పడుకునేటప్పుడు కిటికీలు, తలుపులు మూసి ఉంచండి. దోమతెర ఉపయోగించండి. దోమల కాయిల్స్‌ను నివారించండి.



## ఆకర్ష ఆక్సిడెంట్లు!

మేడమ్! నాలో వయసుకు మించిన వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ డాక్టర్‌ను సంప్రదిస్తే యాంటీ ఆక్సిడెంట్లు సిఫారసు చేశారు. అయితే, నాకో సందేహం. సౌందర్యానికి, యాంటీ ఆక్సిడెంట్లకు సంబంధం ఉన్నదా?

**ఓ పాఠకురాలు**

మీ డాక్టర్ సలహా సరైందే. వయసు పెరిగేకొద్దీ చర్మం నిగారింపును కోల్పోతుంది. నిస్తేజం అవుతుంది. ముడతలు వచ్చేస్తాయి. ఈ మార్పును ఎవరూ ఆపలేరు. కాకపోతే, తగిన జాగ్రత్తలతో ఆ తీవ్రతను తగ్గించవచ్చు, ఆ పరిణామాన్ని కొంత మేర వాయిదా వేయవచ్చు. ఈ ప్రయత్నంలో యాంటీ ఆక్సిడెంట్స్‌దే కీలక భూమిక. చర్మం బిగుతుగా ఉండేందుకు, కళగా కనిపించేందుకు, నునుపుదేలేందుకు.. యాంటీ ఆక్సిడెంట్ల సహకారం అవసరం.

విటమిన్-ఎ, సి, ఇలలో ఇవి లభిస్తాయి. టమాట, పాలకూర, అల్లం, గ్రీన్ టీ, పుచ్చకాయ, డార్క్ చాకొలెట్ మొదలైన వాటిలో కూడా యాంటీ ఆక్సిడెంట్స్ అపారంగా ఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఉన్నవారికి ఏ సప్లిమెంట్లతోనూ పెద్దగా పని ఉండకపోవచ్చు. అయినా అవసరం అనిపిస్తే వైద్య నిపుణులను సంప్రదించండి.

## దేశంలో 10 కోట్లు దాటిన మధుమేహుల సంఖ్య..

# శరవేగంగా విస్తరిస్తున్న షుగర్ వ్యాధి


మధుమేహం..! ప్రపంచ సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధి ఇది..! క్రమశిక్షణ తప్పిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లతో మనుషులు ఈ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారు. ఈ వ్యాధి హఠాత్తుగా ప్రాణాలు తీయకపోయినా చెట్టుకు చెదలు పట్టినట్లుగా మనిషి ఒంట్లో చేరి.. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ఒక్కో అవయవాన్ని నిర్వీర్యం చేస్తూ చివరకు మరణానికి చేరువ చేస్తుంది..! అయితే, మన దేశంలో ఇది మరింత వేగంగా విస్తరిస్తున్నది..! కేవలం గత నాలుగేళ్లలోనే దేశంలో మధుమేహుల సంఖ్య 44 శాతం పెరిగిందని తాజా అధ్యయనంలో తేలింది

**13.6 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు**

దేశంలో మధుమేహం విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. 2019లో 7 కోట్లుగా ఉన్న ఆ సంఖ్య కేవలం నాలుగేండ్లలో 44 శాతం పెరిగింది. అంతేగాక ప్రస్తుతం దేశంలో ప్రీడయాబెటిక్స్ (త్వరలో మధుమేహం బారినపడే అవకాశం ఉన్నవాళ్లు) సంఖ్య కూడా భారీగా పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా 13.60 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. అంటే దేశం మొత్తం జనాభాలో ప్రీడయాబెటిక్స్ సంఖ్య 15.3 శాతంగా ఉన్నది.

**గోవాలో ఎక్కువగా మధుమేహుల శాతం**

ఇక రాష్ట్రాల వారీగా చూస్తే గోవాలో డయాబెటిక్ రోగుల శాతం (26.4 శాతం) ఎక్కువగా ఉన్నది. పుదుచ్చేరి (26.3 శాతం), కేరళ (25.5 శాతం) ఆ తర్వాత వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా చూస్తే దేశం మొత్తం జనాభాలో 11.4 శాతం మంది మధుమేహం వ్యాధిగ్రస్తులు ఉన్నారు. మధుమేహుల సంఖ్య తక్కువగా ఉన్న ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు తాజా అధ్యయనం హెచ్చరికలు చేసింది. రాబోయే ఐదేళ్లలో ఆయా రాష్ట్రాల్లో షుగర్ రోగుల సంఖ్య శరవేగంగా పెరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించింది.




**యూపీలో ప్రతి డయాబెటిక్ పేషెంట్‌కు నాలుగు ప్రీడయాబెటిక్ కేసులు**

ఇక గోవా, కేరళ, తమిళనాడు, చండీగఢ్‌లలో డయాబెటిస్ కేసులతో పోలిస్తే ప్రీడయాబెటిక్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. పుదుచ్చేరి, ఢిల్లీల్లో డయాబెటిక్, ప్రిడయాబెటిక్ కేసులు సమంగా ఉన్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో డయాబెటిక్ రోగుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నదని పరిశోధకులు తెలిపారు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో డయాబెటిక్ రోగుల సంఖ్య కేవలం 4.8 శాతంగా ఉన్నది. కానీ అక్కడి ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య మాత్రం 18 శాతానికి పైగా ఉన్నది. అంటే జాతీయ సగటు 15.3 శాతం కంటే ఇది చాలా ఎక్కువ. ఆ రాష్ట్రంలో ఒక్క డయాబెటిక్ పేషెంట్ ఉంటే.. నలుగురు ప్రీడయాబెటిక్స్ ఉన్నారన్నమాట. వీళ్లంతా డయాబెటిక్ రోగులుగా మారితే అత్యధిక షుగర్ రోగులు ఉన్న రాష్ట్రంగా యూపీ నిలుస్తుంది.

సిక్కింలో డయాబెటిక్స్, ప్రీడయాబెటిక్స్ రెండూ ఎక్కువే

మధ్యప్రదేశ్‌లో ప్రతి డయాబెటిక్ పేషెంట్‌కు ముగ్గురు ప్రీడయాబెటిక్ లక్షణాలు కలిగినవాళ్లు ఉన్నారు. సిక్కింలో డయాబెటిక్ రోగులు, ప్రీడయాబెటిక్స్ సంఖ్య రెండూ ఎక్కువగానే ఉన్నాయి. ప్రీడయాబెటిక్ అంటే శరీరంలో షుగర్ స్థాయిలు ఉండాల్సిన దానికంటే కాస్త ఎక్కువగా ఉంటాయి. కానీ టైప్-2 డయాబెటిక్‌గా పరిగణించాల్సినంత ఎక్కువగా ఉండవు. ఈ ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నవాళ్లు తమ జీవనశైలిని మార్చుకోకపోతే కొన్ని నెలల్లోనే డయాబెటిక్ రోగులుగా మారిపోవచ్చని, కొందరు ఆ తర్వాత కూడా ప్రీడయాబెటిక్స్‌గానే కొనసాగవచ్చని, మరికొందరు జీవనశైలిని మార్చుకుని, హెల్తీ డైట్, వ్యాయామాలతో ప్రీడయాబెటిక్ లక్షణాలను పోగొట్టుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## బయోటిక్స్ అభయం

తిండి అరగడం కోసం, బలమైన రోగ నిరోధక వ్యవస్థ కోసం, నిలకడైన మూడ్ కోసం.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు చేకూరాలంటే పొట్టకు మంచి చేసే పదార్థాల గురించి తెలుసుకోవాల్సిందే. పొట్ట లోపల ఉన్న మంచి బ్యాక్టీరియాను పెంపొందించడానికి మనం తీసుకునే ఆహారాన్ని ప్రీబయోటిక్ ఫుడ్ అంటారు. మొక్కల నుంచి లభించే ఫైబర్ పొట్టలో మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని సమకూరుస్తుంది. అలా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ద

అరటిపండ్లు, ఉల్లిగడ్డలు, వెల్లుల్లి, జెరూసలేం ఆర్టిచోక్స్ (పొద్దు తిరుగుడు జాతికి చెందిన మొక్క), ఆస్పరాగస్ (తెలుగులో పిల్లితేగ అంటారు లిల్లీ జాతికి చెందింది), ఆపిల్, డాండీలియన్ గ్రీన్స్, ఓట్స్ మంచి ప్రీబయోటిక్ పదార్థాలు.

**ప్రొబయోటిక్స్..**


మన ఆహారంలోని కొన్ని రకాల సజీవ బ్యాక్టీరియా పొట్టలోకి వెళ్లి అక్కడున్న మంచి బ్యాక్టీరియాను కోట్లాదిగా పెంచుతుంది. ఇలాంటి పదార్థాలనే ప్రొబయోటిక్స్ అంటారు. పెరుగు, యోగర్ట్ లాంటివి పొట్టకు మేలుచేసే ప్రొబయోటిక్స్.

**పోస్ట్‌బయోటిక్స్...**

ప్రీబయోటిక్ పదార్థాల మీద ఆధారపడి ప్రొబయోటిక్స్ అభివృద్ధి చెందుతాయి. ఈ రెండిటి కలయిక వల్ల ఏర్పడే ఉప ఉత్పత్తులే పోస్ట్‌బయోటిక్స్. ఇవి పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నెమ్మదింపజేస్తాయి. దీనికోసం ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ ఆహార పదార్థాలు రెండిటిని వేరువేరుగా తీసుకోవాలి.

**సింబయోటిక్స్..**

పొట్ట ఆరోగ్యం కోసం ఇచ్చే సప్లిమెంట్లలో ఈ పదం కనిపిస్తుంది. ఇది ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ మిశ్రమం. అయితే ఈ రెండు సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు తినడం కంటే, వీటి మిశ్రమాన్ని ఒకేసారి తీసుకోవడం ప్రభావవంతంగా ఉంటుందా? అనేదానిపై పరిశోధనలు స్పష్టతను ఇవ్వలేదు. కాబట్టి, సింబయోటిక్ సప్లిమెంట్లు వాడే విషయంలో డాక్టర్ సలహా తప్పనిసరి.



దిన పత్రిక
తొలి సమయం
బుధవారం 26 నవంబర్ 2025

# సాయిబాబా యోగశక్తి మహిమ



భక్తులను సంరక్షించ డంలో శ్రీ సాయిది ఒక విభిన్న మైన పద్ధతి. భక్తులు తన వద్ద కు రోగాలతో బాధపడుతూ వచ్చి తగ్గించమని ప్రార్ధించి నప్పుడు విభిన్నమైన పద్ధతు లలో సాయి వారికి చికిత్స చేసేవారు. కొంతమందికి ఊ దీ, తీర్ధ ప్రసాదాలను ఇవ్వ డం, మరికొంత మందికి తలపై చేయి పెట్టి లేదా రోగగ్ర స్తమైన శరీరపు భాగాన్ని తాక డం ద్వారా ఇంకొంతమందికి కలలో కనిపించి తీసుకోవల్సి న మందు తెలుపడం, కొందరి కి అపథ్యమైన ఆహారం స్వీకరించమనడం, ఇలా వివిధ రకాలుగా చికిత్స చే సి ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధుల నుండి తమ భక్తులను శ్రీ సాయి రక్షించారు. ప్రమాదకరమైన క్షయ రోగంతో బాధపడుతున్న భక్త భీమాజీ కి సాయి కలలో అతను బాధలు పడే టట్లు చేసి అతని రోగాన్ని తగ్గించారు. కలలో నరక యాతన అనుభవించిన తర్వాత జాగృత్ వ్యవస్థ లోనికి వచ్చాక అతని క్షయ రోగం మాయమైపో యింది. మరొక సందర్భంలో శిరిడీలో నివశిస్తుండ గా కాకా దీక్షిత్‌కు తీవ్రంగా జ్వరం వచ్చింది. లేవ లేకున్నాననీ, తనకు మందు ఇప్పించమని అతను శ్యామా ద్వారా శ్రీ సాయికి కబురు చేసాడు. సాయి కోపంతో "ప్రతీవారు కోరికలతో నా దగ్గరకు వచ్చే వారే! నేనేమీ వైద్యుడను కాను. అతనిని ఇంటికి వెళ్ళి పోమని చెప్పు" అని అన్నారు. "సాయీ కాకా మిమ్మ ల్నే నమ్ముకున్నాడు. ఇంత తీవ్రమైన జ్వరంతో అత నింటికి ఎలా వెళ్ళగలడు? దయచేసి అతని బాధను తగ్గించండి!" అని శ్యామా సాయిని వేడుకున్నాడు. అయినా సాయి మనసు మారలేదు. బొంబాయికి తిరిగెళ్లడానికి తనవద్ద శెలవు తీసుకోడానికి వచ్చిన దీక్షిత్‌తో సాయి "తక్షణమే ఇంటికి పో! ఎలా వచ్చిన జ్వరం అలానే పోతుంది. సీమ బాదం పప్పు, పిస్తా కలిపిన పాయసం శుభ్రంగా తిని తిరుగు. పడుకోకు" అని అన్నారు. శ్యామాను తోడుగా దీక్షిత్‌తో పంపించారు సాయి. బొంబాయి చేరేసరికి దీక్షిత్ వళ్ళు తీవ్రమైన జ్వరం తో కాలిపోతోంది. కుటుంబ సభ్యులందరూ ఆందోళన పడ్డారు. డాక్టర్లు మందులు ఇవ్వజూసారు కాని వాటిని దీక్షి త్ సున్నితంగా తిరస్కరించా డు. ఈ భౌతిక ప్రపంచంలోని డాక్టర్ల కంటే ఈ సృష్టి, స్థితి లయకారుడైన సాయిపైనే దీక్షి త్‌కు గురి. ఏ మందులు వేసు కోకుండా, సాయి చెప్పిన అపథ్యమైన ఆహారం తింటూ దీక్షి త్ హాయిగా వున్నాడు. జ్వరం దానంతట అదేపో యింది. శారీ రక రోగమే కాక అజ్ఞానమమే మానసిక రోగం కూడా తొలగాలి అందుకే బాధలను ఓర్చు కోవాలని (సబూరి) ఈ లీల ద్వారా మనకు తెలియ జేసారు. ఎటువంటి వ్యాధులు సంభవించినా సాయి సన్నిధిని శరణు వేడితే ఆ సద్గురువు అనుగ్రచహం వలన వాటంతట అవే మటుమాయమౌతాయి. మరొక సందర్భంలో సాయి భక్తుడైన రఘువీర పురందరే శిరిడీ యాత్రకు బయలుదేరినప్పుడు అతని కుమారుడికి తీవ్రంగా జ్వరం వచ్చింది. అందు కనే అతని భార్య ప్రయాణం మానుకుంది. పురంద రే తల్లి ఆమెకు తోడుగా వుండిపోతానని అంది కాని ఆ అవసరం లేదని పురందరే ఆవిడను తనతో శిరిడీకి తీసుకువెళ్లాడు. అదే రోజు రాత్రి పురందరే భార్యకు శ్రీ సాయి కలలో కనిపించి, ఆమె కుమారుడి నుదిట ఊదీ పెట్టి ఆశీర్వదించి అంతర్ధానమయ్యారు. కల చెదిరి చూసేసరికి ఎవ్వరూ కనిపించలేదు. ఆ క్షణం నుండే ఆ బిడ్డకు జ్వరం తగ్గిపోయింది. ఏ మందుల అవసరం లేకుండానే క్షణాలలో తన బిడ్డ అనారోగ్యా న్ని తగ్గించిన శ్రీ సాయిబాబా భక్తవత్సలతకు, అపూర్వమైన యోగశక్తికి ఆ తల్లి మనస్సులోనే శత కోటి వందనాలు అర్పించింది.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?



మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది.

ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..**

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్మతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

**కలలో శివయ్య శరీరం కనిపిస్తే..**

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్మతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. దీన్ని మొదట్లో లేములవాడ, లేంబాల వాటిక అనే పేర్లతోనూ పిలిచేవారని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. రాజన్న అని నోరారా పిలుచుకునే ఈ రాజరాజేశ్వరస్వామి.. ఎంతో మహిమగల దేవుడని భక్తుల విశ్వాసం.క్షేత్రచరిత్ర/స్థలపురాణం: మాళవ ప్రభువ్కెన రాజరాజ నరేంద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పౌరాణిక ఆధారాలు చెబుతున్నాయి. వేములవాడను చాళుక్యులు రాజధానిగా చేసుకొని పాలించినట్లు చరిత్రలో ఉంది. చాళుక్య రాజులలో మొదటి రాజు వినయాదిత్య యుద్ధమల్లుడు, అతని కుమారుడు అరికేసరి, ఆ తర్వాత రెండో యుద్ధమల్లుడు వేములవాడ కేంద్రంగా రాజ్యాన్ని పాలించారు. చాళుక్య రాజుల్లో చివరివాడు.. భద్రదేవుడి కుమారుడ్కెన మూడో అరికేసరి అని దేవస్థానంలో ఉన్న శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయ ప్రత్యేకత: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ధర్మగుండంలో పుణ్యస్నానం చేసి కోడెమొక్కు చెల్లించడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఆ తర్వాతే భక్తులు స్వామిని దర్శించుకొని ప్రధాన పూజలైన కల్యాణం, అభిషేకం, అన్నపూజ, కుంకుమ పూజ, ఆకుల పూజ, పల్లకిసేవల వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు. భక్తుల్లో చాలామంది స్వామివారికి తమ తలనీలాలు సమర్పించి తమ ఎత్తు బంగారాన్ని(బెల్లం) స్వామికి మొక్కుగా చెల్లించి.. ఆపై దాన్ని స్వామి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ప్రతినెలా దాదాపు 10లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకొంటారని అంచనా.

ప్రధాన వేడుకలు: ఆలయంలో ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడురోజులపాటు వ్కెభవంగా జాతర నిర్వహిస్తారు. సుమారు 5-6 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారు. ఆపై శ్రీరామనవమి సందర్భంగా జరిగే శివ కల్యాణోత్సవాలు ఈ క్షేత్రం ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. పదివేలమంది హిజ్రాలు, 25 వేల మంది శివపార్వతులు శ్రీరామనవమి రోజున శివుడిని పెళ్లాడతారు. అలాగే.. త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు, ముక్కోటి ఏకాదశి, దసరా నవరాత్రోత్సవాలూ ఇక్కడ విశేషంగా నిర్వహిస్తారు. మాస శివరాత్రి, ఏకాదశి రోజున స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశిపూజ, మహాలింగార్చన చేస్తారు. ఇందులో పాల్గొనే దంపతులతో పాటు కుటుంబసభ్యులను అనుమతిస్తారు. కల్యాణపూజలో పాల్గొన్న భక్తులకు 20లడ్డూలు, భోజన వసతి కల్పిస్తారు.

ఆలయాన్ని ఉదయం 4 గంటలకు తెరిచి రాత్రి 10.20 గంటలకు పవళింపుసేవ అనంతరం మూసివేస్తారు.

ధర్మదర్శనం ఉచితం, ప్రత్యేక దర్శనం రూ. 20, ప్రత్యేక ప్రవేశదర్శనం రూ. 100

సాధారణ దర్శనం: ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, రాత్రి 7.30 నుంచి 8.30 వరకు

ప్రత్యేక దర్శనం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7.30 వరకు. ఒక టికెట్‌పై నలుగురిని మాత్రమే అనుమతిస్తారు.

ప్రత్యేక దర్శనం టికెట్లకు పరిమితి లేదు.

దర్శ సమయాల్లో ఎలాంటి విరామం లేదు.

ప్రత్యేక దర్శనం టికెట్ల వివరాలు: ప్రత్యేక దర్శనం రూ. 20, త్వరిత దర్శనం రూ. 100

ఆలయప్రాంగణంలోని ఉప ఆలయాలు

, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలా త్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం.

ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు లేవు. అన్ని చోట్లా ఉచిత దర్శనమే.

ఆర్జిత సేవలు.. ప్రధానపూజలు

ఆలయంలో.. తెల్లవారుజామున 4.35 గంటల నుంచి 5 గంటల వరకూ ఉచిత సర్వదర్శనం.

ధర్మదర్శనం, అభిషేకం ఉదయం 6.15 నుంచి 11.30 వరకు ఉచితంగా ఉంటుంది.

అన్నపూజ మధ్యాహ్నం 12.15 నుంచి 2 గంటల వరకు.. టికెట్ ధర రూ. 200, రూ. 600.

బిల్వార్చన, శివార్చన మధ్యాహ్నం 2.30 నుంచి 6 వరకు, టికెట్ ధర రూ.600.

ఆకుపూజ రూ. 150, మహాపూజ రూ. 100, పల్లకిసేవ రూ. 200, పెద్దసేవలు రూ. 350.

నిత్యకల్యాణం ఉదయం 10.30 నుంచి 12.30 వరకు.. టికెట్ ధర రూ. 1000.

అన్నపూజల నివేదన: ఉదయం 11.40 నుంచి మధ్యాహ్నం 12.10 వరకు.. టికెట్ ధర రూ. 200

శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం మధ్యాహ్నం 1 గంట నుంచి 3 వరకు, టికెట్ ధర రూ. 350

కుంకుమపూజ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు, టికెట్ ధర రూ. 150

మహాలింగార్చన సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 వరకు... టికెట్ ధర రూ. 1000

గండదీపార్చన ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర రూ. 5

కోడెమొక్కులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర సాధారణం రూ. 100, ప్రత్యేకం రూ. 200

ఆలయంలో పూజలకు ఆన్‌లైన్ సౌకర్యం లేదు.

ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలైన రామాలయం, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలత్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు లేవు. దేవతామూర్తుల పూజలు, టికెట్లు, పల్లకిసేవలు, పెద్దసేవలు, కల్యాణాలు

ఆలయంలో నిర్వహించే పూజలు నిర్వహించే సమయాలు

మధ్యాహ్న పూజ ప్రదోషకాల పూజ నిశికాల పూజఆలయంలో ఇతర పూజలు మాస శివరాత్రికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాలింగార్చన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రదోశపూజ పునర్వసు నక్షత్రం రోజున మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, ఉప ఆలయాల్లో సదస్యం రేవతి నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఉపాలయంలో సదస్యంప్రత్యేక రోజులు.. విశిష్ట పూజల

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...



హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు. 2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడైె శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.

వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..

జయ హనుమాన జ్ఞానగుణసాగర
జయ కపీశ తిహుం లోక ఉజాగర..
రామదూత అతులితబలధామ
అంజనీ పుత్ర పవనసుతనామా..


ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

**మంగళ, శనివారాల్లో..**

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.

హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి.

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..



హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.

దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..

ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపిడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101